ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- 21లోగా అభ్యంతరాలు ఎంపీడీవోలకు అందజేయాలి
- 28న గ్రామాల్లో వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రచురణ
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 18 : గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సంపూర్ణ సహకారమందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కోరారు. బుధవారం కలెక్టర్ కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, దాని ప్రకారం.. సెప్టెంబర్ 13న పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి, పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 పంచాయతీల పరిధిలోని 2268 వార్డుల్లో మొత్తం 3 లక్షల 46 వేల 220 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశామని, అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను ఈ నెల 21లోగా సంబంధిత మండలాల ఎంపీడీవోలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. ఈ నెల 26లోగా అభ్యంతరాలను పరిష్కరించి, ఈ నెల 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఓకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇన్‌చార్జి డీపీవో, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలను చేస్తున్న వైద్యుడు వెంకటేశ్

చిన్నారులకు వైద్య పరీక్షలు

కోనరావుపేట, సెప్టెంబర్ 18 : మండలంలోని సుద్దాల, మామిడిపల్లి గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో అనేమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేశారు. పిల్లలకు రక్త పరీక్షలు చేశారు. రక్తహీనతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఎంఎల్‌హెచ్‌పీ వెంకటేశ్, ఏఎన్‌ఎం కవిత, సూపర్‌వైజర్ గంగలక్ష్మి, ఆంగన్‌వాడీ టీచర్లు సునీత, స్వప్న, లక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ, సెప్టెంబర్ 18 : విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో గురువారం వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్‌స్టాండ్ నుంచి మల్లారం రహదారిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ రాకేశ్ రెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. వినియోగదారులు సహకరించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : VEMULAWADA
O.S. No. 159 of 2023
Between:
Munugoti Venkatamma & Another ...Plaintiffs.
AND
Kadapathri Rajagopal Rao & Others ...Defendants.
To,
1.Chinthapalli Vijayalaxmi, W/o. late Venkateshwar Rao, aged about 65yrs, Occ: Household. R/oNo.9-1-110, Vemulawada Town in Rajanna Siricilla District.
2. Bandaru ThirupathiRao, S/o. NarsingaRao, aged about 59 yrs, Occ. Govt. Employee in SRR Temple R/o. H.No:10-1-680/2, Santhoshnagar, Karimnagar, presently residing at Vemulawada
Whereas the Plaintiffs named above filed the above Suit for Partition and Separate possession in respect of suit schedule property filed PLAINT UNDER ORDER VII Fule 1 R/W Section 26 of C.P.C. against you. Whereas the summons/notice sent to you by the court several times and by post was returned un served, hence substitute service of summons/notice ordered against you Take summons/notice that the above O.S. in is stands posted to 04-10-2024 for your appearance and counter and in case you failed to appear by person or through an advocate on the said date at 10.30 A.M. before the court mentioned above, the matter will be heard and determined in accordance in law.
//By Order of the Court//
Sd/-**BUSARAPU SRINIVAS,**
Advocate,
Counsel for the Plaintiffs

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All
LOST
★ HUGO LYNCH, S/o. Harold Lynch, R/o. Hyderabad. Lost Original Regd Sale Deed No. 1644 of 2002. FIR Lost Certificate obtained from Police. If anyone finds, Call: 9849300201.
NT-333062
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కేజీబీవీల్లో మెరిట్ జాబితా విడుదల

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 18 : జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న మహిళా అధ్యాపక పోస్టులకు జరిగిన అర్హత పరీక్షల్లో మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు డీఈవో రమేశ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ మేరకు గతేడాది జూలైలో జరిగిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను పోస్టుకు 1.3 చొప్పున సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తున్నట్లు తెలిపారు. అర్హులు జాబితాను http//sircilladeo.com/ download/index.phd నందు పొందుపరిచినట్లు వెల్లడించారు. గురువారం జరిగే వెరిఫికేషన్‌కు ఒక జత ఒరిజినల్, జిరాక్స్‌లను తీసుకొని ఉదయం 10 గంటలకు డీఈవో కార్యాలయానికి రావాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ల 96429-59599, 94931-11179ను సంప్రదించాలన్నారు.

ఇసుక లేక ఇబ్బంది పడుతున్నాం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాములు

మాట్లాడుతున్న రాములు

వేములవాడ, సెప్టెంబర్ 18 : నిర్మాణాలకు సరైన ఇసుక దొరకకపోవడంతో కార్మికులకు ఉపాధి దూరమవుతోందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఆయన నిరసన వ్యక్తం చేసి, మాట్లాడారు. భవన నిర్మాణరంగం మీద ఆధారపడి వేములవాడ పట్టణంలో దాదాపు 3 వేల మంది కార్మికులు ఉన్నారన్నారు. అయితే ఆరు మాసాల క్రితమే భవన నిర్మాణాలకు ప్రతిరోజూ ఇసుకను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరామని తెలిపారు. ప్రతి రోజు ఇసుకకు అనుమతి ఇవ్వడం ద్వారా కూలీలకు ఉపాధి దొరుకుతుందని 15 రోజుల క్రితం కూడా అధికారులను కలిసి కోరామని తెలిపారు. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం వేములవాడ మూలవాగులో వరద నీరు తగ్గినందున ప్రతిరోజూ ఇసుకకు అనుమతి ఇచ్చి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కూలీలకు ఉపాధి కల్పించేలా చూడాలని ఆయన కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘాల నాయకులు మల్లయ్య, లక్ష్మీరాజం, నర్సయ్య, రాములు, మల్లేశం ఉన్నారు.

మండల కేంద్రంలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న భారీ గణనాథుడు

ఘనంగా వినాయక నిమజ్జనం

సిరిసిల్ల టౌన్/గంభీరావుపేట, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లోని వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. లింగన్నపేటలో రాక్ స్టార్ యూత్ వినాయకుడి లడ్డూను మాచెట్టి లక్ష్మణ్ దంపతులు రూ.42 వేలకు దక్కించుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు మానేరు వాగులో నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మానేరును పరిశీలించారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితరులున్నారు.

వినాయక నిమజ్జన వేడుకలను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జన వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్ 18: వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి బుధవారం తెలిపారు. గణేశ్ నిమజ్జన వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా జరిగాయని, సహరించిన మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ, అగ్నిమాపక, ఇతర అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపి, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ వారికి సహకరించిన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గణేశ్ మండపాల నిర్వాహకులకు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడి మృతి

ధర్మపురి, సెప్టెంబర్18: బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి తోపారపు సునీల్(26) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన సునీల్ భార్య ఇద్దరు పిల్లలతో తన అత్తగారి గ్రామమైన వెల్గొండలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం బహిర్భూమికని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోయే సరికి కుటుంబసభ్యులు గ్రామంలో వెతికారు. కాగా, గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పడి మృతి చెంది ఉన్నట్లు గ్రామానికి చెందిన కొందరు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీయించి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

మోతే గ్రామంలో చోరీ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 18: మోతే గ్రామానికి దయల నాగరాజు ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బీరువాను పగులగొట్టి, అందులో భద్రపరిచిన రూ. 25 వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

నేడు రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో సమావేశం
- హాజరుకానున్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్

వేములవాడ, సెప్టెంబర్ 18 : వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించారు. ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీఎం వోఎస్డీ శ్రీనివాసులు, రాజన్న ఆలయ అధికారులు ఇటీవల శృంగేరి పీఠాధిపతి కలిసి అనుమతి కోరిన నేపథ్యంలో అభివృద్ధిపై చర్చించనున్నారు. అయితే రాజన్న ప్రధాన ఆలయాన్ని మొదటగా విస్తరించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. ఆలయ అభివృద్ధి, చేపట్టాల్సిన అభివృద్ధిపై మంత్రి సమీక్షలో ఈ సమావేశం నిర్వహించనుండగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తోపాటు అధికారులు హాజరుకానున్నారు.

ఎల్లారెడ్డిపేటలో 'రెండు పంచాయతీలు'

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18 : మండలంలో ఇది వరకు ఉన్న గ్రామాలకు మరో రెండు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇటీవల నూతన పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా, ఇది వరకు ఉన్న 24 గ్రామాలకు మరో రెండు పంచాయతీలు ఏర్పడే అవకాశం ఉన్నది. కొత్తగా తిమ్మాపూర్‌ను ఆనుకుని ఉన్న తిమ్మాపూర్‌తండా, బొంగులకింది తండా కలిపి జై సేవాలాల్ తండాగా, తిమ్మాపూర్-బాకుర్‌పల్లిని ఆనుకుని ఉన్న బాకుర్‌పల్లి(బాకుర్‌పల్లి తండా కాకుండా)ని మరో పంచాయతీగా ఏర్పాటవుతున్నది. త్వరలోనే పంచాయతీ నోటిఫికేషన్ రానున్న తరుణంలో ఆయా గ్రామాలు, తండాల్లో కొందరు తమకు అవకాశమెంత అన్న విశయంపై అంచనాలు వేసుకుంటున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

వీర్నపల్లి, సెప్టెంబర్ 18 : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం అన్నారు. కలెక్టర్ అదేశాలతో మండలంలోని గర్జనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలున్న ఆహారం తీసుకొని రక్తహీనతను అధిగమించాలన్నారు. ఆనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్ చిన్నం గంగమ్మను శాలువాతో సన్మానించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు నలిమేటి సుశీల, రమాదేవి, మంజుల, ఆశ కార్యకర్తలు సావిత్రి, జమున, నవత ఉన్నారు.

వీర్నపల్లి: సీమంతంలో పాల్గొన్న డీడబ్ల్యూవో లక్ష్మీరాజం

చందుర్తి : గర్భిణులుకు సీమంతం చేస్తున్న సిబ్బంది

చందుర్తి: మండలం బండపల్లిలో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం, ఆరోగ్యలక్ష్మి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెచ్ఎం, ఆనంద రెడ్డి, హెచ్ఎం అనిల్ రావు, పంచాయతీ కార్యదర్శి రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంతో విద్యార్థుల నిరసన

వీర్నపల్లి, సెప్టెంబర్ 18 : ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంతో బుధవారం విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని మద్దిమల్ల, బంజేరుకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు కళాశాలకు ఎల్లారెడ్డిపేట, సిరిసిల్లకు వెళ్లారు. కళాశాల ముగిసిన తర్వాత సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మీదుగా మద్దిమల్లకు వెళ్లే బస్సులో ఎక్కారు. విద్యార్థులను, ప్రయాణికులను ఎక్కించుకొని మద్దిమల్ల వరకు వెళ్లాల్సి ఉండగా, ఆర్టీసీ సిబ్బంది వీర్నపల్లిలో దింపేసి సిరిసిల్లకు తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు బస్సును అడ్డుకున్నారు. మద్దిమల్ల వరకు టికెట్ ఎందుకు ఇచ్చారని డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. రోడ్డు నిర్మాణ పనులను సాకుగా చూపి ఆర్టీసి సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారంటూ బస్సును అడ్డుకొని నిరసన తెలిపారు. ఆర్టీసీ రూట్ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేస్తే బస్సును మద్దిమల్ల వరకు నడపాడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్న విద్యార్థులు

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, సెప్టెంబర్ 18: పౌర్ణమిని పురస్కరించుకొని కొండగట్టు చుట్టూ చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో బుదవారం గిరిప్రదక్షిణ చేశారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఘాట్‌రోడ్ మార్గం ద్వారా ఆలయానికి, అక్కడి నుంచి కొండచుట్టూ గల తోవల మీదుగా సుమారు 9 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, హనుమాన్ భక్తులు, తదిరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 18: కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం చుట్టూ స్వామి వారి చిత్రపటాన్ని పల్లకీలో ఉంచి గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం కిషన్‌రావుపేటకు చెందిన పూదరి స్వప్న-రమేశ్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి తరల్ల శివకుమార్, మాజీ చైర్మన్ కుమ్మరి వెంకటేశ్, అన్నమనేని గజేందర్ రావు, గౌరి నారాయణ, సభ్యులు పూదరి శ్రీనివాస్, బక్కశెట్టి పోచన్న, నైనాల మల్లారెడ్డి, పాదం సురేశ్, హనుమంతు, సురేశ్, పిట్టల నాని, ఆదిత్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, వెల్గటూర్‌లోని రామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బందెల లావణ్య-నరేశ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్18: విదేశాల్లో ప్లేస్‌మెంట్ కోసం అందించే శిక్షణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఉపాధి కల్ప న అధికారి సత్తమ్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ట్రామ్‌కామ్ గల్ఫ్‌తోపాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జాపాన్, పొలాం డ్, రొమేనియా, యూకే వంటి దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. జర్మనీలో లాజిస్టిక్స్, టెక్నికల్, హాస్పిటాలిటి, ఫుడ్ టెక్నాలజీ రంగాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నదని ఆమె తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టామ్‌కామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం నంబర్లలో (8125 251408) సంప్రదించాలన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

పట్టించుకోని అధికారులు

చందుర్తి, సెప్టెంబర్ 18 : మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. మండలంలోని మూడపల్లి, మల్యాల, సనుగుల కట్ట లింగంపేట లోని చెరువు, ఓర్రెల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. లింగంపేటకు చెందిన ఓ వ్యక్తి బుధవారం ఇసుక తరలింపు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అనుమతి రాక ముందే మల్యాలలోని తిప్పాయి చెరువు నుంచి ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. కొందరు ట్రాక్టర్ యజమానులు ఒక ట్రిప్పునకు అనుమతి తీసుకొని, నాలుగు నుంచి ఐదు ట్రిప్పుల తరలిస్తున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు.

చికెన్ సెంటర్ తొలగించాలని నిరసన

కొడిమ్యాల, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని వివేకానందనగర్‌లో ప్రధాన రోడ్డును ఆనుకొని ఉన్న ఓ చికెన్ సెంటర్ నుంచి వచ్చే దుర్వాసనతో తాము ఇబ్బంది పడుతున్నామని బుధవారం కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. దీంతో చికెన్ సెంటర్ నిర్వాహకుడికి, కాలనీ వాసులకు మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ అర్ష రాజు సిబ్బందితో వచ్చి చికెన్ సెంటర్‌ను మూసి వేయించి, కాలనీ వాసులను అక్కడి నుంచి పంపించేశాడు. దీంతో గొడవ సద్దుమణిగింది.

కోడెమొక్కు చెల్లించుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న ఆలయంలో విప్ ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, మే 9 : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన పుట్టిన రోజు సందర్భంగా రాజరాజేశ్వరస్వామివారిని బుధవారం కుటుంబసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట ఆలయ ఏఈవో శ్రీనివాస్, రమేశ్ బాబు, పర్యవేక్షకులు తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. రాజన్న దర్శనం అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు అనూష రెడ్డి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 18 : మండలంలోని ముస్కానిపేటలో బుధవారం డీసీఎం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా డీసీఎం వ్యవస్థాపకురాలు బహరూర్ష మాట్లాడుతూ పేదలకు కంటి చూపు అందిచడమే డీసీఎం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కంటి చూపు అందించడానికే గ్రామాల్లో ఉచిత వైద్య క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 18 : పట్టణంలోని గాంధీనగర్‌లో గాయత్రీ సూపర్ మార్కెట్ వెనకాల ముగురు కాల్వలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. మృతుడు 60 ఏండ్ల వయస్సు ఉంటుంది. లేత మెరూన్ రంగు చొక్క, బూడిదరంగు ప్యాంటు ధరించి, సుమారు 5.4 అడుగుల ఎత్తు ఉన్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని సిరిసిల్ల దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు. ఎవ్వరైనా గుర్తిస్తే పట్టణ పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్ల 83319-40670, 87126-57366కు సమాచారం అందించాలన్నారు.

బాధిత కుటుంబానికి చిక్కాలు పరామర్శ

గంభీరావుపేట, సెప్టెంబర్ 18 : మండలంలోని నర్మాలలో మండల రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ డీ రాజేందర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ నారా యణరావు, నేతలు కమ్మరి రాజారాం, రాజు, రాజేందర్, కిశోర్ ఉన్నారు.

సేవా సంస్థ ప్రారంభానికి రావాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18 : నారాయణపూర్‌లో ఈ నెల 20న ప్రారంభమయ్యే 'నారాయణపూర్ సేవా సంస్థ' ప్రారంభానికి ఔత్సాహికులు తరలిరావాలని సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన విశ్రాంత కలెక్టర్ కేవీ రమణాచారి, పాత లింగన్న, నిమ్మ నారాయణరెడ్డి, తోపుచర్ల కిషన్‌రావు, సుధాకర్‌రావు కలిసి ఏర్పాటు చేసిన సంస్థలో విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు.

బాధిత కుటుంబానికి భరోసా

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18: గొల్లపల్లికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మారెల్లి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, బుధవారం బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి, భరోసా కల్పించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు వర్స కృష్ణహరి, కృష్ణారెడ్డి, దేవరెడ్డి తక్షణ సాయంగా అందించారు.

ఒకరికి ఏడాది జైలు..

గాంధీ చౌక్, సెప్టెంబర్ 18 : వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన నిందితురాలికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి రాధిక జైశ్వాల్ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకార